

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని కలసిన నేటి దినపత్రిక సూర్య కడప జిల్లా బ్యూరో ఇన్‌చార్జి ముకుంద రంగయ్య అలాగే సూర్య దినపత్రిక పాత్రికేయులు కలసి జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
09 మంగళవారం, జులై 2024 పేజీలు: 08

# మహానేతకు మాజీ ముఖ్యమంత్రి నివాళులు



వేంపల్లె మేజర్‌న్యూస్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు తల్లి వైఎస్ విజయమ్మ, సతిమణి వైఎస్ భారతి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లతో కలిసి వైఎస్ ఆర్ సమాధికి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నమస్కరించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు మాజీ మంత్రి ఉషశ్రీ, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చంద్రశేఖర్, డాక్టర్ సుధా, అమర్నాథరెడ్డి, ఎమ్మెల్సీలు రామ చంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, రమేష్ యాదవ్, ఎంపీలు గురుమూర్తి, తనుజ రాణి, మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్తు సమీక్ష సమావేశం

కడప జిల్లా పరిషత్, మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం 9.45 గంటలకు స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు హాలులో వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వసభ్య సమావేశం నిర్వహించబడునుఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొంటారు.

# హద్దులు మీరుతున్న సోషల్ మీడియా

**అలసత్వం ప్రదర్శిస్తే పరువు గంగ పాలే**

**మార్ఫింగ్ లతో అనేక మందికి బెదిరింపులు**

**స్త్రీలపై అనుచిత పోస్టు**

**బయటికి చెప్పుకోలేక అనేక మంది ఇబ్బందులు**

**సోషల్ మీడియా పై జాగ్రత్త గా ఉండలంటున్న పలువురు**



**ఆధునిక సమాజంలో అన్నం లేకపోయినా బతకగలరేమో గాని, చేతిలో మొబైల్, మొబైల్ కి ఇంటర్నెట్ లేకపోతే ఎవ్వరు క్షణం కూడా బతికే పరిస్థితి కనిపించడం లేదు. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా వివిధ యాప్లతో సోషల్ మీడియా లో హల్చల్ చేస్తూ తాము చేసే ప్రతి పనిని,తమ కుటుంబ వివరాలని సోషల్ మీడియా లో పోస్ట్ చేసి ఏరుకోరి ఆపదలను కొని తెచ్చుకుంటున్నారు. సోషల్ మీడియా వలన అందరికీ కాకపోయినా కొందరికి మాత్రం చేటు జరుగుతుందని సత్యం. ముఖ్యంగా మహిళల విషయంలో జాగ్రత్త వహించకపోతే ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : పిచ్చి పలు రకాలు అనే సామెత ఈ మధ్య సోషల్ మీడియా లో వస్తున్న పోస్టు చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఫేస్ బుక్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఇలా అనేక యాప్లలో లక్షలాది మంది అనేక వీడియోలు పోస్టు చేస్తుంటారు. అయితే ఇందులో తమ వ్యక్తిగత సమాచారాన్ని, తమ కుటుంబ సమాచారాన్ని తెలియజేయడం వలన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియా లో పోస్ట్ చేసేవారు వారు పొద్దున్నే మొహం కడిగిన, టిఫిన్ చేసినా, ఇతర ఏ కార్యక్రమాలు చేసిన సోషల్ మీడియాలో పోస్ట్ చేసేస్తున్నారు. అంటే వీరు సోషల్ మీడియాకి ఎంతగా బానిసలు అయిపోయారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అలాగే ముఖ్యంగా మహిళల విషయంలో వారు చేసే పోస్టుల వలన ఆకతాయిలు అలుసుగా తీసుకొని మార్ఫింగ్ వీడియోలతో ఇప్పటికే అనేక మంది ఇబ్బందులు పడడమే కాకుండా పరువు పోతుందని ప్రాణాలు కూడా తీసుకున్న సందర్భాలు కోకొల్లలు.ఇక కొందరి అలసత్వం వలన కుటుంబం మొత్తం ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి.దీనికి తోడు సోషల్ మీడియా లో పరిచయం అయ్యి వ్యక్తులలో అనేక మంది నకిలీ ఐడిలతో పరిచయాలు పెంచుకొని అనేక మందిని ముంచిన సందర్భాలు ఉన్నాయి.ప్రస్తుతం సోషల్ మీడియా వలన లాభాలతో పాటు నష్టాలు కూడా భారీగానే ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీలు సోషల్ మీడియా విషయంలో, అపరిచితుల వ్యక్తుల విషయంలో అజాగ్రత్తగా ఉంటే మాత్రం వారి జీవితం ప్రమాదంగా పడినట్లే.

### అశ్లీలం అధికమైన వేళ

సోషల్ మీడియాలో ఉపయోగపడే పోస్టులతో పాటు, ఎక్కువమంది వీక్షిస్తే డబ్బులు వస్తాయని ఆశతో అశ్లీల వీడియోస్ కూడా భారీగానే పోస్ట్ చేస్తున్నారు. అయితే వారికి డబ్బులు వస్తాయో లేదో తెలియదు కానీ ఆ పోస్ట్ల కింద కామెంట్లు చదివితే మాత్రం పోస్ట్ చేసిన వారి కుటుంబ సభ్యులు గుండె ఆగి చచ్చే పరిస్థితి. అలాగే చాలామంది స్త్రీలు చేస్తున్న పోస్టులలో కూడా అనేకమంది చాలా నీచంగా కామెంట్ చేస్తు ఉండడం చూస్తుంటే సోషల్ మీడియా పిచ్చిలో మనల్ని ఇతరులు నీచంగా మా ట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నారని, అలాగే వ్యక్తిగత జీవి తాన్ని, కుటుంబ సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా ఇతర వ్యక్తులు సేకరించి, అనేక విధాలుగా అడ్డదారిలో వినియోగించుకునే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తూ జాగ్రత్త వహించాలని, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హితవు పలుకుతున్నారు. 6లో

# ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

### జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి




కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... అర్జీలకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరిం చారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల రిజిస్ట్రేషన్ ను పరిశీలించి, ఎలా చేసున్నారని, అక్కడి సిబ్బంది తో మాట్లాడి వివరాలు తెలుసు కొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధింత అధికారులకు బదలాయించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరుమలకు పాదయాత్ర

### మండల అభివృద్ధికి కృషి మంత్రి మండిపల్లి రాంప్రసాద్



చిన్నమండెం మేజర్‌న్యూస్: చిన్న మండెం మండలంలోని కొత్తపల్లి పంచాయతీకి చెందిన శ్రీరాంనగర్, శ్రీనివాసపురం గ్రామస్తులు రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం ముక్కుబడి కోరుకున్న వడ్డెర కులస్తులైనటువంటి శ్రీరాంనగర్ శ్రీనివాసపురం గ్రామాల యువకులు సోమవారం కొత్తపల్లి పంచాయతీ నుండి తిరుమలకు పాదయాత్ర వెలుతున్న సందర్భంగా వెలుతునటువంటి భక్తులకు మంత్రి శ్రీ కోదండ రాములవారి గుడిలో కాయ కర్పూరం సమర్పించి వారికి స్వాగతం పలికినట్లు శ్రీనివాసపురం గ్రామ నాయకులు మోహన్ బాబు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో మంత్రి అయినటువంటి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అవ్వ తాతలను పింఛన్ల విషయాల్లో ఈ నెలలో అనగా జూన్ 1న పింఛన్లు పంపిణీ సక్రమంగా జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో పక్కా గృహాలైతేనేమి పింఛన్లు అయితే ఏమి మరియు రాయచోటి నియోజకవర్గం లో గ్రామంలో

# వైయస్ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ మహానేత సంయుక్త ఆంధ్ర రాష్ట్ర దివం గత ముఖ్యమంత్రి ప్రజానేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి 75వ జయంతి సంద ర్భంగా రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్ల శ్రీరాములు రెడ్డి, చాపాటి నారాయణ రెడ్డి, తులసి సురేష్‌బాబు సహకారం తో రంగ సముద్రం ఒకటవ సచివాలయం వద్ద నిర్వహిస్తున్న ఎంటిఎఫ్ క్యాం టీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికీ మరువలేని నాయకుడు రాజశేఖర్ రెడ్డి జయంతిని గుర్తు చేసుకుంటూ ఆయన మనకు చేసిన మంచిని, అనేక సంక్షేమ అభివృద్ధి ని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ వైస్ ఎంపీపీలు సి భాష, చెన్ను రాజశేఖర్, యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి, రుద్రవరం ప్రసాద్, కొండయ్య, మురళి, శివ, జల్లి చంద్రా యుడు, బాలుడు, భాషా, వెంకీ,కాజా, అస్లాం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ పాలన దేశానికే ఆదర్శం : ఎంపిపి



వీరబల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం కేంద్రంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మండల మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ గాలి వీటి రాజేంద్రనాథ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు కేక్ కట్ చేసి పెంచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం పాలన రాజ శేఖర్ రెడ్డి సిద్ధాంతమని రుణమాఫీ చేసి అన్నదాతకు ఆపద్బాంధవుడయ్యాడు విద్య. వైద్యం. ఉద్యోగం. అందరికీ అందు బాటులోకి తెచ్చి అసమా నతలకు రూపుమాపిన క్రాంతిదరి జనం జీవితాలతో ఆయన మమేకమయ్యారు తెలుగు నేల సస్యశ్యామలం చేయడానికి జలయజ్ఞాన్ని తలపెట్టారు పేదవారికి ఇల్లు కట్టించారు పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించారని పేర్కొన్నారు. వైయస్సార్ అనే మూడు అక్షరాలు తెలుగు వాడి గుండె చప్పుడు దశాబ్ద కాలం దాటిన పాలనలోని పున్నమి వెలుగులే పేదవాడి చిరునవ్వుగా మారాయి అందుకే వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాలన ఒక స్వర్ణ యోగమని మండల నాయకులు తెలియ జేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్క సర్పంచులు ఎంపీటీసీ పాల్గొన్నారు

# చెన్నూరులో వైఎస్అర్ జయంతి వేడుకలు



చెన్నూరు మేజర్ న్యూస్ : పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని చిరస్థాయిగా నిలిచిన నాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖరరెడ్డి అని కమలాపురం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి పురస్కరించుకుని చెన్నూరు మండలంలోని రామనపల్లిలో వైసీపీ సీనియర్ నాయకులు మాసీమా బాబు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి వైఎస్అర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేశారు. చెన్నూరు కొత్తరోడ్డు దగ్గర మండల సీనియర్ నాయకులు పెడబల్లె గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. చెన్నూరులోని వైసీపీ కార్యాలయ వద్ద వైసీపీ అధ్యక్షులు జి. ఎన్.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్అర్ పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, రాచినాయిపల్లి సర్పంచ్ ఎస్.నారా యణ రెడ్డి, నిత్యపూజయ్య, నీలం శ్రీనివాసులు, ఎర్రసాని మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అల్లీ శ్రీరాముర్తి, సర్పంచ్ కళ్యాణ్,హరి, మునీర్ అహ్మద్, బాసుమియా, అన్వర్ బాషా,హస్రత్, ప్రదీప్ రెడ్డి,టి.ఎన్. చంద్రారెడ్డి, కిట్టు పాల్గొన్నారు.

# పార్నపల్లి సబ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం

లింగాల మేజర్ న్యూస్: పార్నంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళ వారం ఉదయము 09.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు 33/11కెవి పార్నపల్లి సబ్ స్టేషన్లలో మెయింటినెన్స్ 33కేవీ పార్నపల్లి ఫీడర్ ట్రీ కట్టింగ్ కారణంగా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు, నాట్లు వేసే రైతులు కరెంటు సప్లై చూసుకొని నాట్లు వేసుకోవాల్సిందిగా కోరుచూ విద్యుత్ ఏఈ బాలసంజీవులు తెలిపారు.

# మొక్కలు నాటిన ఎఫ్ఆర్ఓ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు "అమ్మ పేరిట ఒక చెట్టు" మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా కడప జిల్లా అటవీశాఖ అధికారి సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిల్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి తన సిబ్బందితో కలిసి టేకూరిపేట బీట్ పరిదిలో కవులకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సుమారు 150 వేప, నేరేడు, కానుగ, రావి, గంగీరావి,వెలగ రకాల మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలతో మొక్కల ఆవశ్యకత, పర్యావరణము గురించి ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సెక్షన్ అధికారి రమణ బీట్ అధికారి కరుణాకర్ డాగ్ స్క్వాడ్ గురయ్యా, సురేష్, పాఠశాల హెచ్ఎం రామలక్షుమ, వెంకట రామిరెడ్డి, పీఈటి విజయ, టిడిపి నాయకులు కామరాజు విజయ భాస్కర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓబయ్య, మస్తాన్, శ్రీను, మహాలక్ష్మి, ఉమ, సునీత, రమాదేవి పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు ఫుట్ బాళ్లు పంపిణీ



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ కె. పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా హైస్కూల్ విద్యార్థులకు ఫుట్‌బాల్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు వాటిలో భాగంగా సోమవారం పులివెందుల మండలం అచ్చువెల్లి గ్రామంలో కె. పిచ్చిరెడ్డి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ, కడప వారు ఇటీవల హైస్కూల్ విద్యార్థులకు ఫుట్‌బాల్ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. యువతలో శారీరక దృఢత్వం క్రీడలను ప్రోత్సహించే విస్తృత ప్రయత్నంలో భాగం. విద్యార్థులకు ఫుట్‌బాల్‌లను పంపిణీ చేసి ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం క్రీడల పట్ల ప్రేమను ప్రేరేపించడం విద్యార్థులు ఆరోగ్యకరమైన శారీరక కార్యకలాపాలలో పాల్గొనడానికి అవసరమైన వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడల ప్రాధాన్యతను తెలియజేస్తూ భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నజీర్ అహ్మద్ ఉత్సాహంగా పాల్గొని సహకరించిన పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించడంలో పాఠశాల సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

# రైతులు పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఏపిఓ శైలజ



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో శైలజ కోరారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం 24 బి25 సంవత్సరాలకు సంబంధించి సన్న, చిన్న కారు రైతుల 5 ఎకరాల లోపు ఉన్న రైతులందరికీ మామిడి,నిమ్మ జామ, తైవాన్ జామ,సపోటా కొబ్బరి సీతాఫలం దానిమ్మ నేరేడు డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటల పెంపకంలకు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్నామన్నారు. వీటికి 3 సంవత్సరాలు పాటు ప్రభుత్వం ద్వారా వందశాతం నిర్వహణ చార్జీలు చెల్లిస్తామన్నారు. మల్లెపూల తోటల పెంపకం ద్వారా రోజా, గులాబీ తోట పెంపకం చేపడుతున్నామని వీటికి సంబంధించి పూలతోటల పెంపకం రెండు సంవత్సరాలు నిర్వహణ ఖర్చు రైతులకు చెల్లిస్తామన్నారు. మునగ తోటలు నాటుకునే రైతులకు రెండు సంవత్సరాల నిర్వహణ ఖర్చులు, నర్సరీలు ఏర్పాటు చేసుకొని మొక్కను పెంచి ఉపాధి హామీలో నాటుకునే రైతులకు సరఫరా చేసినట్లయితే వారికి మూడు నెలలపాటు మొక్కలు పెంచిన ఛార్జీలు ప్రభుత్వం భరిస్తుందన్నారు. పండ్ల, పూల సాగు చేసుకునే రైతులకు నీటి వసతి తప్పని సరిగా ఉండాల న్నారు. అర్హత,ఆసక్తిగల రైతులు ఈనెల 20లోపు మండల ఉపాధి హామీ కార్యాలయంలో లేదా గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ లేదా టెక్నికల్ అసిస్టెంట్ వివరాలకు సంప్రదించాలన్నారు. రైతులు 1-బి, అడంగల్, పట్టాపాస్ పుస్తకం, జాబ్‌కార్డ్, ఆధార్‌కార్డు నకలుతో ఏపీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

# పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి : ఎస్‌టియు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ అంగన్వాడీ కేంద్రాలు లేని గ్రామాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని ఎస్టీయు మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఎ.జయ రామిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ జరిగిన కార్యక్రమంలో జయరామిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని నరసింగుపల్లె గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు లేని కారణంగా చిన్నపిల్లలు దూరంలో ఉండే ప్రైవేట్ పాఠశాలల నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జీలలోచేరి ఇబ్బందులు పడుచున్నారన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ పాఠశాలల యందు 5 సంవత్సరాలు నిండిన బడిఈడు పిల్లల చేరికలు తగ్గిపోయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు వెలవెలబోతున్నా యన్నారు. ఒకసారి పూర్వప్రాథమిక తరగతుల కోసం ప్రైవేట్ పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు తిరిగి ఒకటో తరగతిలో చేరడానికి ప్రభుత్వపాఠశాలల్లో చేరడానికి ఎలా వస్తారో ఆలోచించాలన్నారు. నూతన ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి, అంగన్వాడీ కేంద్రాలు లేనిచోట ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలనీ, అంగన్వాడీ కేంద్రాలు ఉన్న చోట వాటిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

# వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు

వేముల మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు వేముల మండలంలోని స్థానిక వేముల లో కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన వైయస్సార్సీపి వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబ శివరెడ్డి, నాగేళ్ళ సత్య ప్రభావతమ్మ, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకటబయపు రెడ్డి, వేముల మండల అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి, కొబ్బరి కాయకొట్టి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని కొనియాడారు. కార్యక్రమంలో వారితోపాటు వైఎస్సార్సీపీ యువ నాయకులు నాగెళ్ళ హర్షవర్ధన్ రెడ్డి, పెండ్లూరు సర్పంచ్ నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,కల్లూరు నిరంజన్ రెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, పెద్దజూటరు ఎంపీటీసీ రామచంద్రరెడ్డి, విశ్వం, విజయ భాస్కర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గంగరాజు, శ్రీనివాసులు, నాగ భూషణం, నారాయణస్వామి, వేముల సర్పంచ్ సాకే నగప్పా, చెన్నా రెడ్డి, వేమ నారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండి మాపీర, బస్ సుబ్బా రెడ్డి, శివారెడ్డి, నగప్పా, బ్రహ్మమురెడ్డి, జర్మీయ, అర్జున్, మునిరు, గంగిరెడ్డి, శివశంకర్ రెడ్డి, ముస్కిన్, రెడ్డెయ్య, ఇమ్రాన్, సోహైల్, సర్పంచ్‌లు ఎంపీటీసీ లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# జన హృదయాలు గెలిచిన నేత వైఎస్ఆర్



రామాపురం మేజర్ న్యూస్: జనహృదయాలలో చెరగని ముద్ర వేసు కొని గెలిచిన నేత దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. రామాపురం మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహాలకు గజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004-29 ఆయన పాలనలో ఆయన సహచరునిగా శాసన సభ్యునిగా కొనసాగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి చేసి ప్రజల్లో చెరగని ముద్రవేసుకొని చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ప్రజలను వదిలి 15 సంవత్సరాలు దాటిపోయిన ఇప్పటికీ వైయస్సార్ పేరు వింటే ప్రజల్లో వైబ్రేషన్ వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్ ఆర్సిపి కన్వీనర్ మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్ రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలో సర్పంచులు మాజీ సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు మైనార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఆసక్తిని పెంపోదించుకోవాలి

వేంపల్లె మేజర్ న్యూస్: విధ్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపోదించుకోవాలని కడప పిచ్చిరెడ్డి ఎడ్యూకేషనల్, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సాజీద్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుట్‌బాల్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శారీరక శ్రమతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలపై ప్రేమ, ఆసక్తి పెంపోందించడం. ఆరోగ్యకరమైన శారీరకశ్రమలో ఫుట్‌బాల్ క్రీడా అవసరమన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నజీర్ అహ్మద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనం గుండెల్లో... చెరగని ముద్ర వైఎస్ఆర్



వీరబల్లి మేజర్ న్యూస్ : ఓటమెరుగని నేత వైఎస్ఆర్. సేవకుడిగా నిలిచిన అరుదైన పాలకుడు. తెలుగు రాజకీయాల్లో ఎప్పటికీ నిలిచి పోయే పేరు. వరుసగా కాంగ్రెస్‌ను ఉమ్మడి ఏపీలో అధికారంలోకి తెచ్చిన నాయ కుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారం దక్కేలా చేసారు. జనం గుండెల్లోనే ఆరోగ్యశ్రీ ప్రదాత. ఫీజు రియంబర్స్మెంట్ సృష్టికర్త, కొన్ని లక్షల మందిని డాక్టర్లుగా ఇంజనీర్లుగా తయారుచేసిన సంక్షేమ సారధి డాక్టర్ వైఎస్ఆర్. అయితే, రెండోసారి కేవలం సీఎం అయిన మూడు నెలలకే సెప్టెంబర్ 2న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ ఊహించని రీతిలో హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందారు. విధి ఆయన్ని భౌతికంగా దూరం చేసిందే కానీ.. జనం గుండెల నుంచి దూరంగా తీసుకుపోలేక పోయింది. అందుకే.. ఆయన జనం నుంచి దూరమై పుష్కర కాలం దాటినా.. ఆ చిరునవ్వు చేసిన సంతకం మాత్రం ఇంకా జనం జ్ఞాపకాల్లో చెక్కు చెదర లేదు. ఆయనపై ఉన్న అభిమానం ఇసుమంతైనా తగ్గలేదు.

## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు వైయస్సార్

### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి వైయస్సార్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 15 సంవత్సరాలైనా ఆయన జ్ఞాపకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు వైఎస్సార్ అడుగుజాడల్లోనే అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్ జగన్ ప్రజలతోనే మమేకమై ఉన్నారని తెలిపారు. అనంతరం పోరు మామిళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సీఎం భాష చిన్న రాజశేఖర్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తూరై ప్రకాష్‌రెడ్డి, దేశాయ్ శారదమ్మ, ఈశ్వరమ్మ ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్‌నెంబర్లు వైఎస్ ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా ప్రజాకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లా రవీంద్రను మర్యాదపూర్వక కలిసిన బీటెక్ రవి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసిన పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మంత్రికి వివరిస్తూ పలు విషయాలను వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాను అని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రముఖులు పాల్గొన్నారు.

## గుమ్మసముద్రం పంచాయతీలో సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలు అందజేత



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : మండలంలోని గుమ్మసముద్రం గ్రామ సచివాలయానికి మండల తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మనోహర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, దూలం రామప్ప, సుధాకర, రామిరెడ్డి, చంద్ర మోహన్, రమేష్, దినేష్, చంద్రశేఖర్, జనసేన మండల ఉపా ధ్యక్షుడు మనోహర్ రాయల్, శ్రేయాస్ ఖాన్, బాలకృష్ణ హేమంత్, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం : ముక్క వరలక్ష్మి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రైతులను రాజులుగా చేయాలని కృత నిశ్చయంతో పని చేస్తున్నారని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కారూపానంద రెడ్డి సతీ మణి ముక్కా వరలక్ష్మి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు మండలం లోని రాఘవ రాజపురం వ్యవసాయ రైతులకు ఆమె పొద్దుతిరుగుడు విత్తనా లను మహిళా రైతులకు అందజేశారు. ఈ సందర్భంలో మహిళా రైతులతో మాట్లాడుతూ సబ్సిడీలతో కూడిన విత్తనాలను మందులను ప్రభుత్వం అంద జేస్తుందని సద్వినియోగం చేసుకొని రైతులు ఉన్నత స్థాయికి ఎదగాలని వర లక్ష్మి ఆకాంక్షించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా రైతులందరికీ మేలు జరిగే విధంగా సబ్సిడీలు ఇన్పుట్ సబ్సిడీ తదితర వాటిపై రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక రైతేలను ప్రకటించిందని రైతులు సుఖ సంతోషాలతో గిట్టుబాటు ధరలతో ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రభుత్వం పలు రకాల పథకాలను అందజేస్తున్నదని అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణం లోని రాఘవ రాజాపురం నందు మహిళా రైతులు పలు రకాల ఆకుకూరలు పండించడం చాలా సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఆదర్శ రైతులకు ఇక్కడి మహిళలు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు వ్యవసాయ మహిళలు పాల్గొన్నారు.

## ప్రబలుతున్న డయేరియా : సిఐటియు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ మండలంలో డయేరియాతో ప్రజలు బాధ పడు తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని సిఐటియు జమ్మలమడుగు కార్యదర్శి విజయ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ముంద స్తు జాగ్రత్తలు తీసుకోమని చెప్పినప్పటికీ ప్రభుత్వ అధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు ఈ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు జ్వరం రావడం వాంతులు విరోచనాలు తలనొప్పితో ప్రజలు తాత్కాలిక ఉపశమనం కోసం గ్రామాలలో ఉండే ఆర్ఎంపీలతో వైద్యం చేయించుకుంటున్నారని చెప్పారు. ఉన్నత స్థాయి వైద్య అధికారులు ప్రజల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని వారు డిమాండ్ చేశారు ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా ఈ వ్యాధి బారిన పడకుండా ప్రభుత్వ అధికారులు ప్రజా పాలకులు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమంలో వినయకుమార్, భాస్కర్ రెడ్డి, ఆదాము, భాష, మున్నా పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు తనిఖీలు



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేట లో శ్రీ లక్ష్మి గణేష్ ట్రెడర్స్ ఎరువుల దుకాణంలో సోమవారం రోజున జిల్లా వ్యవసాయ శాఖ నుండి వ్యవసాయ అధికారులు కె.యం.ఇ. ప్రసాద్ రెడ్డి ఏడిఏ ఎస్‌టిఎల్ (తిరుపతి) ఏస్.గోవర్ధన్ ఖాజీపేట మండల వ్యవసాయధికారి యం.నాగార్చన ఆద్వర్యంలో ఆకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు అనంతరం తనికిలో భాగంగా రికార్డులల్లో తగిన సమాచారం అప్డేట్ చేయనందున సంబంధిత అధికారులు అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

## శివ పార్థివ దేహానికి ముక్కా వరలక్ష్మి నివాళి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లి పంచాయితీ కడియాలపల్లికి చెందిన దక్షిరాజు రామకృష్ణ కుమారుడు బెంగళూరులో ప్రమాదవశాస్తు మరణించిన శివ పార్థివ దేహానికి రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వరలక్ష్మమ్మ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బత్తిన వేణు గోపాల్ రెడ్డి టిడిపి నాయకులు కడియాలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుదేలైన రియల్ ఎస్టేట్ వ్యాపారము

### భిన్న కథనాలు వినిపిస్తున్న వ్యాపారులు



ప్రొద్దుటూరు (క్రైమ్) కొన్నినేలలుగా ప్రొదు టూరు, పరిసర ప్రాంతాల్లో రీయలెస్టట్ వ్యాపారం కుదేలైంది. పెట్టిన పెట్టుబడులకు నోచుకోక డీలపతుండగా, బ్రోకర్లు మాత్రం ఇసుక అందుతుండబోతుందని తిరిగి వ్యాపారం పుంజుకుంటుందని ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. మూడు నాలుగు సంవత్సరాలుగా స్థలాలు రోజురోజుకు ధరలు పెరిగి ఈమద్య కాలం తారస్థాయికి చేరాయి. వెంచర్లు జోరు పెరుగుతుందంతో పొలాల యజ మానులు కూడా రియల్టర్లకు తగ్గట్టుగానే పోలాల ధరలను విపరీతంగా పెంచడంతో రహదారి వెంట వున్న స్థలం సెంటు 10నుండి15లక్షలు ఉండ గా లోపల ఐదు లక్షలు దాక ఉంటుందంతో సామాన్య మధ్యతరగతి వారికి ఈ స్తలాల ఊహే భయంగోలిపే పరిస్థితి నెలకొంది. దీంతో డబ్బు వున్న వాళ్లకే పరిమితం కావడంతో పేదవాడి బ్రతుకు బాడిగింటికే పరిమితమైంది. ఈస్తలాలు డబ్బున్న వాళ్లచుట్టే తిరిగి అగి పోవడంతో పాటు ఈప్రభుత్వంలో రియలెస్టేటు పరిస్థితి ఎలావుంటుదో అన్న ఆలోచన మొలకేతుతుండంతో కొనుగోళ్లు అగిపోయినట్లు తెలుస్తోంది. కానీ వ్యాపారవర్గాలు మాత్రం మల్లి పుంజుకుంటుందని చెప్పుకొస్తున్నారు. కొన్ని సంవ్సరాలుగా క్రికెట్ బెట్టింగులు అదికమయ్యాయి. కొత్తప్రభుత్వాల రాకపోకలపై లక్షలో పందాలు కాయడంతో రియల్టర్లు కూడా ఇబ్బందులను ఎదురకోడంతో ఆర్ధికమాంద్యం నెలకొందని తెలుస్తోంది.గత కొన్నినెలలుగా స్థలాల వ్యాపారం ఢీల పడిందని, ఐతే తొందర లోనే పుంజుకుంటుందని స్థలాల వ్యాపారి మార్చెంటైన బాబా వ్యక్తం చేశారు. పాత కొత్త ప్రభుత్వాల మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గందరగోళంగానే ఉంటుందని దీనికితోడు ఇసుక దొరకడం కష్టమై ఇప్పుడు కొత్తె ఇసుక విదానం రావడంతో తిరిగి తొందరలోనే వ్యాపారం పుంజుకుం టుందని రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను బి. కొత్తకోట మండలంలో వైసీపీ నాయకులు నిర్వహించారు. సోమవారం బి. కొత్తకోట నగర పంచాయతీలోని జ్యోతి బస్టాండ్‌లో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కలసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఖాదరవల్లి, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి అయూబ్, మండల కో ఆప్షన్ సభ్యులు నాసిర్, సర్పంచులు రవికుమార్ రెడ్డి, గిరిజా రఘునాథరెడ్డి, రుక్మిణి అమరనాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు బలరామిరెడ్డి, శంకర్ రెడ్డి, సద్దాం, రఫీ, రాయల సలీం, నరసింహులు నాయుడు, ప్రభాకర, చిన్నపరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ మంత్రిని కలసిన ఎమ్మెల్యేలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు జలవనరులశాఖ మంత్రివర్యులు నిమ్మల రామనాయుడుని సోమవారం కడప జిల్లా ఎమ్మెల్యేలు ప్రొద్దుటూరు నంద్యాల వరదరాజుల రెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, వీరితో పాటు జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జ్ భూపేశ్ రెడ్డి కలిశారు. రాజోలి ఆనకట్ట పనులను త్వరగతిన ప్రారంభించాలని, మంత్రి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం.ఒకరు అరెస్ట్.



పీలేరు మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్సు పోలీసులు 14 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్ ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన విష్ణువర్ధన్ కుమార్ టీమ్ ఆదివారం తిరుపతి హెడ్ క్వార్టర్స్ నుంచి బయలుదేరి, అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలనం పీలేరు అటవీ ప్రాంతంలోని యల్లమంద చేరుకుని, మంచాల మంద వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. వీరు మారెళ్ల ఫారెస్ట్ బీటు పరిధిలోని పింఛానది సమీపం చేరుకునే సరికి కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని హెచ్చరించి చుట్టు ముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. వారిని వెంబడించిన పోలీసులు ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడు, వేలూరు జిల్లా ఆనైకట్టు ప్రాంతానికి చెందిన బలరామన్ పెరియస్వామి (44)గా గుర్తించి అరెస్టు చేశారు. అక్కడ పడి ఉన్న 14ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ఐ సిహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

## ఇన్‌చార్జి ఆర్డీవోగా జె. వెంకటపతి



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: ఇంఛార్జి ఆర్డీవోగా జె. వెంకటపతి పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లోతేటి ఉత్తర్వుల మేరకు నేషనల్ హై వే నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న జె.వెంకరపతి ని కడప ఇంచార్జి ఆర్డీఓగా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సంధర్భంగా సోమవారం కడప ఇంచార్జి ఆర్డీవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## ఓబులవారిపల్లెలో ఘనంగా వైయస్సార్ 75వ జయంతి



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి క్రాస్ చిన్న ఓరంపాడు వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి కార్యకర్తలు వైఎస్ అభిమానులతో కలిసి వైయస్సార్ విగ్ర హానికి గజమాల వేసి ఘన నివాళు లర్పిం చారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్త లకు అభిమానులకి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి వారి పల్లి కృష్ణారెడ్డి అక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఎంపీ టీసీ దుర్గాప్రసాద్ తల్లం భరత్ కుమార్ రెడ్డి రమేష్ రెడ్డి పోలి పాపిరెడ్డి మల్లెం ఈశ్వరయ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అంబేద్కర్ గురుకులం సమస్యల పరిష్కరించండి

## తాసిల్దార్‌కు వినతి



లక్కిరెడ్డిపల్లి,మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సమస్యలు పరిష్కరించాలంటే మండల సమస్యల ప్రజా వేదిక లో లక్కిరెడ్డిపల్లి మండల తహసిల్దార్‌కు హ్యూమన్ రైట్స్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ షేక్ మొహమ్మద్ రఫీ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గురుకులం ఇంచార్జ్ ప్రిన్సిపల్ విజయ స్థానికంగా నివాసం ఉండకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తప్పలికంగా 2023 24 విద్యాసంవత్సరములు పదవ తరగతి విద్యార్థులు దాదాపు 20 మంది ఫెయిల్ అయినారు అన్నారు కొందరు రెగ్యులర్ టీచర్లు స్టడీ అవర్స్ నైట్ డ్యూటీలు చేయకుండా గెస్ట్ టీచర్లతో చేస్తున్నారున్నారు మౌఖిక ఆదేశాలతో స్పెషల్ టీచర్లకు క్యాంపస్ ఇన్చార్జ్ ఇవ్వడంపై జిల్లా సమన్వయ అధికారి మాధవి లత దృష్టికి తీసుకెళ్లిన ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విజయ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు సమన్వయ అధికారి సియుజి చరవాణి గత నెల రోజుల నుంచి పనిచేయకపోవడం దారుణమైన విషయమని, లక్కిరెడ్డిపల్లి గురుకుల పాఠశాల చాలావరకు దెబ్బతిని పడిపోయిందని రక్షణ లేకుండా పోయిందని ఇన్చార్జి ప్రిన్సిపల్ సెక్యూరిటీ సిబ్బందిని తగ్గించి వేశారని సెక్యూరిటీ రూమ్ అసంపూర్తిగా నిర్మించారని ప్రజాసంఘాలు నాయకులు ప్రశ్నిస్తే వారిమీదికి ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎదురుదాడి దిగుతు పొంతనలేని సమాధానాలు చెబితే కాలయాపన చేస్తున్నారని తక్షణమే పై స్థాయి అధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ప్రజల హృదయాల్లో స్వర్గీయ వైయస్సార్ స్థానం పదిలం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత స్వర్గీయ వైయస్సార్ అని మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు.సోమవారం మదనపల్లి మండలం,తట్టివారి పల్లిలో గల స్వర్గీయ వైయస్సార్ విగ్రహనికి పూల మాలలు వేసి,అయన సేవలను స్మరించుకొంటూ వైకాపా ఆధ్వర్యంలో 75వ వైయస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,స్థానిక సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సి బి.నరేష్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,నాయకులకు,కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే అయన అశయాల సాధన కోసం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ఆర్ ప్రజల కష్టసుఖాలను నేరుగా తెలుసు కోవడం కోడం పాదయాత్ర చేపట్టి దేశానికే ఆదర్శంగా పాలన సాగించారని కొనియాడారు.అయన తనయుడుగా మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం,అభివృద్ధి,ఆరోగ్యం విద్యను ప్రధానంగా ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి,వైస్ చైర్మన్ జింకా చలపతి,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,కౌన్సిలర్లు షేక్ షబానా,రేణుకమ్మ,పాల్ చంద్రశేఖర్, రామకృష్ణ రెడ్డి,సుగుణ ఆంజ నేయులు,శివారెడ్డి,ప్రసాద్ బాబు,సర్పంచులు ఆనంద పార్థసారథి,ఈశ్వరయ్య,నాగరాజ రెడ్డి,ఎంపిపి రెడ్డెమ్మ వెలుగు చంద్ర,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వెంకటరమణ,అనంత ముని శేఖర్, నాగరాజ, వినుతా బాయ్ మరియు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ లోతేటి శివశంకర్ ను కలిసిన ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సంక్షేమ ప్రధాత డాక్టర్ వైఎస్ఆర్

## వైఎస్ఆర్ కు నివాళులర్పించిన నాయకులు పలు సేవా కార్యక్రమాలు



వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమ ప్రధాత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వేంపల్లె వైఎస్సార్‌సీపీ నేతలు జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు కొనియాడారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, నాలుగు రోడ్ల కూడలి, రాయచోటి బైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రామిరెడ్డి పల్లి గ్రామంలో ఎంపిటిసి చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రామప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ద్వారా వెలుగులు నింపాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం తదితర సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో డాక్టర్ వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆ మహాశయుని స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన అందించారన్నారు. వైఎస్ఆర్ ఆశయ సాధనే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్, మైనార్టీ కన్వీనర్ మునీర్, రుద్ర భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కురాకుల వెంకటేష్, కటిక చంద్ర, హబిబుల్లా, నిసార్, జయరాములు, ప్రదీప్ రెడ్డి, నరసింహగౌడ్, మునేష్, నల్లగారి గంగిరెడ్డి, ఎల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### పలు సేవా కార్యక్రమాలు..

జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో దైవస్థానం మాజీ ఛైర్మన్ కురాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇడుపులపాయ గ్రామంలో, మధర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ కడప కలెక్టరేట్లో నూతన కలెక్టర్ లోతేటి శివశంకర్‌ని మర్యాద పూర్వకంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి కలిశారు. వాటిలో భాగంగా ముందుగా పుష్ప గుచ్చం అందించి కడప జిల్లా కలెక్టర్‌గా విధులు చేపట్టిన శుభ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, వైకాపా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ జరిపించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వము నుండి అందే సంక్షేమ ఫలాలు అందేవిధంగా జిల్లా అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపట్టాలని పలువిషయాలను వారితో ముచ్చటించారు. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించి రాంగోపాల్ రెడ్డి తెలిపిన విషయాలపై పూర్తిగా విచారణ జరిపిస్తానని వారికి హామీ ఇచ్చారు.

# వర్కర్స్ డిప్యూటేషన్ల గురించి పునరాలోచించుకోవాలి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వర్కర్స్ డిప్యూటేషన్ల గురించి పునరాలోచించుకోవాలని చైతన్య మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సృజన శ్రీను కోరారు. సోమవారం చైతన్య మునిసిపల్ కార్మికుల సంఘం నాయకులు ఆయన ఆధ్వర్యంలో ఈ విషయమై ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాలు నుండి ప్రొద్దుటూరు మున్సిపల్ ఆఫీస్ నందు పనిచేస్తున్న కార్మికులను ఇప్పుడు వున్న ఫలంగా శానిటేషన్ విధుల్లోకి పంపించవద్దని అలాగే మస్టరు ఉదయం ఏడున్నరకు కాకుండా 9 గంటల నుండి మస్టర్ వేసి అందరికీ సహకరించాలని గతంలో లాగానే విధుల్లోకి కార్మికులను ఆఫీస్ నందు మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కమీషనర్ సానుకూలంగా స్పందించారు. చైతన్య మునిసిపల్ కార్మికుల సంఘం నాయకులు ప్రశాంత్, అలీ హైదర్ వల్లి, నాగరాజు, మహేంద్ర, ఆగమని, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు నాగేంద్ర, మురళీప్రసాద్ పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానంపై భవన నిర్మాణ కార్మికుల హర్షం



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక, గృహ నిర్మాణ బిల్డర్ల సొంతభవనాలు నిర్మించుకునే యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి సువర్ణ అవకాశాన్ని కల్పించి ఉచిత ఇసుక విధానాని ప్రకటించడం ఎంతో శుభ పరిణామని తెలుగు నాడు ట్రేడ్ యూని యన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక శీను హర్షం వ్యక్తం చేశారు. కడప నగరంలోని తన సొంత కార్యాలయంలో సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర కార్మికుల తరపున తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తరపున శుభా కాంక్షలు తెలపడమే కాకుండా హర్షం వ్యక్తం చేస్తోందన్నారు

# వికలాంగుల పింఛన్ మంజూరు చేసి బాలుని ఆదుకోండి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: వికలాంగుడైన తమ మనుమడు చెన్నం శెట్టి చైతన్య బుద్ధి మాంద్యంతో పాటు తన తాను చేసుకోలేని స్థితిలో ఉన్నాడని చైతన్య అమ్మమ్మ అధికారులను కోరారు. సోమవారం నగరంలోని నకాస్ వీధికి చెందిన చైతన్య అనే తన మనుమడికి వికలాంగుల పింఛన్ మంజూరు చేసి బాలుని ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఆమె బాలునితో పాటు ప్రజా పిర్యాదుల వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలునిది పేద కుటుంబమని తండ్రి డ్రైవర్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించారు

# బస్టాండు నిర్మాణం కలేనా ?

## ప్రయాణికులు కష్టాలు తీరేది ఎన్నడు? ...ఎమ్మెల్యేపై గంపెడు ఆశలు



చెన్నూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన చెన్నూరులో ప్రయాణికులు వేచివుండేందుకు బస్సు స్టాండ్ నిర్మాణం కలగానే మిగులుతుందా అని పలువురు ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. కడప కర్నూలు జాతీయ రహదారిలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మాణం సంవత్సరాలుగా గడుస్తున్న నిర్మాణం చేపట్టలేదని విమర్శలు ప్రయాణికులు నుండి వస్తున్నాయి. జాతీయ రహదారి వెంట చెన్నూరు వద్ద తప్ప దాదాపు అన్ని చోట్ల బస్‌షెల్టర్లు ఉన్నాయి. బసుషెల్టర్లు లేవని ప్రజలు,ప్రయాణికుల నుంచి ఎన్ని విమర్శలొచ్చిన జాతీయ రహదారి అధికారులు మాత్రం నిమ్మకు నిరేతనట్లుగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.బస్సు షెల్టర్లు లేని మండలం ఏదైనా ఉంది అంటే అది ఒక్క చెన్నూరు మాత్రమే. చెన్నూరు మండలం నుండి జిల్లా నలుమూలలకు ప్రజలు రోజు వారీగా వందల సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తున్నారు. పండుగల వేళ,శని,ఆదివారం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తోపాటు ఇతర జిల్లాలకు వెళ్లే వారు వర్షం పడుతున్న సమయంలో రోడ్డుకు పక్కన ఉన్న చికెన్,పండ్ల దుకాణాల వద్ద నిల్చొన్ని బస్సు వస్తున్న సమయంలో పరిగెత్తుకుంటూ వెళ్లి బస్సులను ఆపాల్సి వస్తుందని వర్తాకాలంలో మరి ఇబ్బందిగా ఉంటుందని అంటున్నారు.బస్సు షెల్టర్ లేకపోవడంతో రోగులు, వృద్ధులు రోడ్డుపైన వేచి ఉండాల్సి వస్తే ఎక్కడో ఒక చోట నిలబడాల్సి వస్తోంది. బస్టాండ్ లేక ఎండకాలం ఎండకు , వర్షకాలంలో వానకు తడుస్తూ పిల్లలు, మహిళలు, వృద్ధులు పలు ఇబ్బందులు పడుతున్నారు. చెన్నూరు కొత్త రోడ్డు వద్ద ప్రయాణికుల కొరకు కొందరు దాతలు ప్రయాణికులు వేచివుందడానికి తాత్కాలిక సిమెంట్ బెంచిలను ఏర్పాట్లు చేసినా అవి విరిగి పోవడంతో వాటిని పంచాయతీ అధికారులు తొలగించి పారిశుద్ధ్యం నిర్వహణ సరిగా చేపట్టక పోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు.కాగా గత ప్రభుత్వంలో ఉన్నత స్థాయి అధికారులకు, టోల్ అధికారులకు, ప్రజాప్రతినిధులు సైతం బస్టాప్ కొరకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది.ప్రస్తుత ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే కూడా మారడంతో బస్టాప్ సమస్యను బుధవారం జరగనున్న సర్వ సభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా బస్టాప్ నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటారని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

# కోలాటంలో గలాటా



పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు పంచాయితీ, సవాస్కన్ పల్లె గ్రామంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతం లో టిడిపి వర్గీయులు ఏర్పాటు చేసుకున్న కోలాటంలో సౌండ్ ఏక్కువగా పెంచారని, సౌండ్ తాగించాలని వైఎస్ఆర్పీ మద్దతు దారుడైనా ఉపసర్పంచ్ నాగార్జున తండ్రి వారిని వారించగా, చిలికి చిలికి గాలి, వానగా మారిన ఘర్షణ వాతావరణం ఏర్పడి ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకోవడం వరకు దారి తీయడం విశేషం. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నాగార్జున రెడ్డి, నరసింహా రెడ్డి అనే టిడిపి వర్గీయునిపై కత్తితో దాడి చేసినట్లు తెలుస్తుంది. తర్వాత టిడిపి వర్గీయులు ఉపసర్పంచ్ నాగార్జున రెడ్డి ఇంటిపై, బైకుపై రాళ్ల దాడి చేయటం జరిగింది. ఈ తతంగమంతా పోలీసులు చూస్తుండగానే, పోలీసులు అడ్డుకుంటున్నా, మరీ వారిని నెట్టివేసి ఘర్షణకు పాల్పడటం గమనార్హం. ఈ గ్రామంలో మొన్న జరిగిన సాధారణ ఎన్నికలకు ముందు నుండి, కొత్తగా ఏర్పాటు చేసుకున్న రాముల వారి గుడి గ్రామోత్సవ సందర్భంగా కొబ్బరికాయ కొట్టే విషయంలో ఏర్పడిన వివాదం, అపుడు గ్రామంలో బెటాలియన్ దింపటానికి దారితీసింది. కల్మషం లేని మనసుతో, ఒకరికొకరు ఆప్యాయంగా పిలుసుకునే పచ్చని పల్లె వాతావరణం, నెత్తుటి మరకలు చూడవలసి రావటం గమనార్హం.

# టిడిపి కార్యకర్త దర్బార్‌కు ఆర్థిక చేసిన మంత్రి మండిపల్లి



రామాపురం మేజర్ న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిట్లూరు హరిజనవాడకు చెందిన టిడిపి కార్యకర్త పోశాల దర్బార్ బెంగళూరులో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. సోమవారం మండిపల్లె నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 50వేల రూపాయలు ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆర్థిక సాయంను అందించారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

## ఎంఈఓ వెంకటరమణ



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకట రమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా ప్రవేశం కార్యక్రమం చక్కగా నిర్వహించి బడి ఈడు వయస్సు ఉన్న పిల్లలను అందరినీ అందుబాటులో ఉన్న పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాల పరి సరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలని, విద్యార్థులకు అందించే తాగు నీరు శుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కలిగించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచడానికి కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్‌లో భాగంగా పాఠశాలలకు వచ్చిన నిధులను ఖర్చు చేసి అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి, ఉష, జ్యోతి, సుబ్బారాయప్ప, అమర నాథరెడ్డి, ఆనందరెడ్డి, వెంకటరమణ, కట్టా రమణప్ప పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల కలయిక



పులివెందుల మేజర్ న్యూస్ కడప జిల్లా పులివెందుల మండలం మొట్నూతల పల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోన గవేశ్వర స్వామి దేవాలయం నందు పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు 1978-1983వ సంవత్సరంలో విద్యను అభ్యసించిన పెద్దమనుసున్న పూర్వపు విద్యార్థుల కలయిక అపురూపం ఆనందం వీరి చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకొంటూ ఆటల పాటలతో ఆనందించడం జరిగింది. ఆలయంలో అభివృద్ధి పనుల నిర్మాణానికి 60వేల రూపాయలు విరాళములు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తు లో అభివృద్ధికి తమవంతు సహాయము అందిస్తామని వీరు తెలియచేయడం జరిగింది.ఇంకా కొందరు మిత్రులు వస్తు రూపేణా విగ్రహాల రూపేన సహాయం చేస్తామని తెలియచేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న శ్రీముచ్చుకుంట్ల ఓబులరెడ్డిని ఆలయపూజారి లక్ష్మణ్‌ని దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. ఆలయ పెద్దలు వీరికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ 75 వ జయంతి వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్: వైఎస్సార్ 75వ జయంతి పురస్కరించుకొని పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వైఎస్సార్ విగ్రహాలను మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలతో అలంకరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైఎస్సార్ సర్కిల్ నందు నాయకుల అభిమానుల సమక్షంలో లో భారీ కేక్ కట్ చేసి అనంతరం సేవ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక వైఎస్సార్ ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప,హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్,వైస్ చైర్మన్ హఫీజ్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, వైఎస్ఆర్సీపీ నాయకులు కోడి రమణ, గూడూరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ :నీతి నిజాయితీ రాజకీయాలతో నిలువుటద్దం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే శ్రీనువాసులు అన్నారు. సోమవారం 75వ జన్మదిన కార్యక్రమాన్ని స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయాలు నడిపే వారిని ఆయన అన్నారు. ముఖ్యంగా 75వ జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ అని ఆయన అన్నారు. అనంతరం టోల్గేట్ లోని వైయస్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి రామిరెడ్డి ధ్వజారెడ్డి , గుత్తి రెడ్డి హరి నాథ్ రెడ్డి, కిషోర్ రెడ్డి,సి డి నాగేంద్ర శెట్టిగుంట షఫీ, అనంతరాజుపేట షఫీ, వాటర్ ప్లాంట్ రాజా, సర్పంచులు ఆనాల చెంగల్ రెడ్డి, కృష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, కొప్పల శంకరయ్య ముజీబు, రిటైర్డ్ డిఎస్పి సుబ్బారావు, అన్వర్ భాష, కరిముల్లా, మహిళా నాయకురాలలు జడ్పిటిసి పాలికోట రత్నమ్మ, రాజేశ్వరి, అరుణ,లత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు తీసుపోనివిధంగా ప్రభుత్వ పాఠశాలలు

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : కార్పొరేట్ కు ఏమాత్రం తీసుపోనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం వలన పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు చేరుకోగలుగుతున్నారని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం బాలాజీ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన విద్యా కిట్ల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలు బలపడడానికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో, స్వేచ్ఛగా పనిచేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి అందరి అభిప్రాయాలు తెలుసుకుంటానన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందన్నారు.విద్యార్థులు ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా పదవీ విరమణ చేసి నిస్వార్థంగా బోధిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులను శాసనసభ్యులు కొనియాడారు.అనంతరం విశ్రాంతి ఉపాధ్యాయులైన పాలగిరి విశ్వప్రసాద్, ఆనంద నాయుడు, రోజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఉపవిద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఎస్టీయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్,ఉపాధ్యాయులు అమర్నాథ్,ఈశ్వర్ నాయక్,శైల శ్రీ,ఆనంద్,మహమ్మద్ ఖాన్ మరియు తెలుగుదేశం నాయకులు విద్యాసాగర్,గుర్రప్ప నాయుడు,నాగరాజు,అరుణ్ కుమార్,షంషీర్,నాగూర్ వలి,షామీర్ బాషా,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల వారపు సంత వేలం

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు పంచాయతీ వారపు సంతకు డిఎల్పిఓ నాగరాజు, ఎంపీడీవో పోలప్ప ఆధ్వర్యంలో సోమవారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఇందులో భాగంగా కూరగాయల వారపు సంత వేలం పాటను లలిత రూ.380500/- రూపాయలకు వేలంలో సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మోహన్ ప్రతాప్, పంచాయతీ సెక్రటరీ ఇబ్రహీం,మరియు స్థానిక సర్పంచ్, పాలగిరి సిద్ధ, చెన్న కృష్ణ,కె.వి రమణ, కేశవులు,రవి కిరణ్, గాండ్ల రెడ్డప్ప,శివన్న, కుల్లాయప్ప,రవి తదితరులు పాల్గొన్నారు.

# చాపాడులో ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



చాపాడు మేజర్ న్యూస్: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 జన్మదిన వేడుకలు వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం చాపాడు నాలుగు రోడ్ల కూడలిలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు జయ సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బాల నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, జయ రామిరెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హద్దులు మీరుతున్న సోషల్ మీడియా

మొదటిపేజీ తరువాయి

## మహిళలకు అనేక వేధింపులు

సోషల్ మీడియాలో ఏదో సరదాగా చేసే పోస్టుల వలన స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందరూ కాకపోయినా కొందరు బాగుందా మహిళల వీడియోలు, ఫోటోలు మార్ఫింగ్ చేసి అశ్లీల వెబ్సైట్లోనూ, కాల్ గర్ల్స్ గ్రూప్స్ వెబ్సైట్లు తయారుచేసి అందులో పెట్టేస్తున్నారు. అయితే ఏ అభం శుభం తెలియని కొందరు మహిళలకు ఇలాంటి వేధింపులు అధికమవడంతో వారు ఎవరికీ చెప్పుకోలేక అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా తరచుగా చూస్తున్నాం. మరి కొందరు మాత్రం ఏం చేయాలో అర్థం కాక ఆకతాయిల బారిన పడి సర్వస్వం కోల్పోతున్నారు. కాబట్టి సోషల్ మీడియా వినియోగదారులు జాగ్రత్త వహించి తమ వ్యక్తిగత సమాచారాన్ని, కుటుంబ సమాచారాన్ని, ముఖ్యంగా మహిళల సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో వినియోగించవద్దని ఇప్పటికే అధికారులతో పాటు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు కూడా సూచిస్తున్నారు. మరి చూడాలి. అన్నం లేకపోయినా మొబైల్ ఫోన్ ఉంటే చాలు బతికేస్తాం, అందులోనూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టకపోతే తమ పొద్దు గడవదు అనే ఆలోచన నుండి కొందరైన బయటపడి ఇబ్బందుల నుండి దూరం అవుతారో లేక కుక్క తోక వంకరే అనే సామెత లాగా వ్యవహరించి ఇబ్బందులు కొనితెచ్చుకుంటారో వారి విజ్ఞతకే వదిలేద్దాం.

# వైభవంగా తిరుమలకు పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి



తాగునీటి సమస్య లేకుండా మరియు వ్యవసాయ భూములకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా వ్యవసాయ ఫలాలకు నీటిని మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఆయన అన్నారు గ్రామాలలో రాయచోటి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు మరియు రాష్ట్రములో రోడ్లు పరిస్థితి గత ప్రభుత్వంలో చేయక గుంతల మయం అయ్యాయని వాటిని త్వరలోనే రోడ్లను వేయడం జరుగుతుందన్నారు ఈ తిరుమల పాదయాత్రలో భాగంలో గ్రామములోని మల్లూరు గ్రామ సర్పంచ్ నజీర్ బెల్లం బెల్లం కిషోర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఖాదర్బాషా పల్లపు సురేంద్ర విజయనగరం రామకృష్ణ విజయనగరం ఆంజ శ్రీనివాస్ పురానికి చెందిన ఓర్చు మోహన్ బాబు ఓర్సు జై చంద్ర కోర్సు సాయి ప్రసాద్ రాపూరి సురేంద్ర పల్లపు ఆంజనేయులు రాపూరి చిన్నప్ప ఫోర్త్ రెడ్డప్ప శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన చల్ల నాగరాజా విడగొట్టు దేవనాథ రేపున సాయి చల్ల రెడ్డి బాబు విజయనగరం అరవిందు విజయనగరం మాజీ డీలర్ రెడ్డన్న విజయనగరం రెడ్డయ్య విజయనగరం శ్రీనివాసులు మహిళలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గంజాయి అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్



మదనపల్లె క్రైమ్ మేదర్ న్యూస్:గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు మదనపల్లె తాలూక సీఐ శేఖర్ తెలిపారు. సీఐ కథనం మేరకు మండలంలోని పోతబోలు, కురవపల్లెకు చెందిన మళ్లకుంట్ల గోవిందు(67), సీటీఎం మిట్టపల్లెకు చెందిన చంద్రప్ప (68)లు రూ.14,500 విలువ చేసే 750 గ్రాముల గంజాయిని విక్రయిస్తుండగా, సమాచారం అందింది అన్నారు. వెంటనే వెళ్లి వారి వద్ద గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించి, ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## ఘనంగా వై.ఎస్.ఆర్. జయంతి వేడుకలు



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండల కేంద్రం లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సింహాద్రిపురం మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో, గురిజాల క్రాస్ లో, వై.ఎస్.ఆర్. మెమోరియల్ పార్క్‌లో, కుమ్మరాంపల్లి కాలనీలలోని దివంగత వై.ఎస్.ఆర్. విగ్రహాలకు సింహాద్రిపురం మండల వై.ఎస్.ఆర్.సి.పీ. నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సింహాద్రిపురం బస్టాండ్ ఆవరణలో వై.ఎస్.ఆర్. సి.పీ. మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షం లో భారీ కేకును కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకాపా ప్రముఖులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పీ. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, వి. రాజగోపాల్ రెడ్డి, శివచంద్రారెడ్డి, కిశోర్ రెడ్డి, అరవిందనాథ రెడ్డి, బాబురెడ్డి, హైటెక్ రవి, శేఖర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధు, జయచంద్ర రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, శివారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ రెడ్డి, సోమల చెన్నకేశవ రెడ్డి, బషీర్, జాఫర్, సింహాద్రిపురం మండల సర్పంచులు, ఎం.పీ.టీ.సి.లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశ కల్పనకు కృషి చేయండి

### ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పైడేపల్లి కిషోర్

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: జిల్లాలోని పలు పరిశ్రమలలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశ కల్పనకు కృషి చేయాలని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. వాటిలో భాగంగా సోమవారం నిర్వహించిన కడప కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంలో డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ మరియు ఎస్పీఎఫ్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్ కి వినతి పత్రం అందజేస్తూ కడప ఉక్కు పరిశ్రమ మరియు చెన్నూరు చక్కెర పరిశ్రమ మరియు ప్రొద్దుటూరులోని పాల కేంద్రం తదితర పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులను ఉద్యోగ అవకాశ కల్పనకు కృషి చేయాలని వీటి గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని పైడిపల్లి కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 88 మంది జాబ్ మేళాకు ఎంపిక



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: సోమవారం పుంగనూరు ప్రభుత్వ ఐటిఐ లో నిర్వహించిన జాబ్ మేళాకు 88 మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తంబళ్లపల్లె ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ జాబ్ మేళాకు తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటిఐ నుండి 52 మంది, పుంగనూరు ప్రభుత్వ ఐటిఐ నుండి 38 మంది, ప్రైవేట్ ఐ టిఐ నుండి 18 మంది జాబ్ మేళాకు హాజరయ్యారని అందులో బంగారు పాలెం అమర్‌రాజా గ్రోత్ కారిడార్ కంపెనీకి 61 మంది, బెంగళూరుకు చెందిన మీనాక్షి పవర్ సోలిటిన్స్ కంపెనీకి 12 మంది, బెంగళూరు కే చెందిన ఫైన్ కంపోనెంట్ కంపెనీకి ఐదు మంది, హైదరాబాద్ కు చెందిన శ్రీ చక్ర కన్వేర్స్ కంపెనీకి పదిమంది మొత్తం 88 మంది నిరుద్యోగులకు కల్పించినట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైయస్సార్



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్ మరియు పులివెందుల తాలూకా అధ్యక్షుడు పక్కర్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ పేదల గుండె చప్పుడు వైయస్సార్ అంటూ జోహార్ వైయస్సార్ అని నినాదాలు పలికారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వైఎస్సార్ 75 వ జయంతి పురస్కరించుకొని పులివెందుల స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర వైయస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మార్కెట్ యాడ్ చైర్మన్ చిన్నప్ప రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైయస్సార్ అమర్ రహే నినాదాలతో దివంగత నేత వైయస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ జే సి యస్ ఇంఛార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, నూరుల్లా కో ఆప్షన్ నెంబర్ దాసర చంద్రమౌళి పులివెందుల నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఫక్రుద్దీన్, కౌన్సిలర్‌లు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

### వైయస్ఆర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైయస్ మదన్ మోహన్ రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం నందు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా తొండూరు మండల వైకాపా నాయకులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు, వైయస్ మధుగారు, చిన్నప్ప లు కలసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, అనంతరం వృద్దులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, దూదేకుల రాష్ట్ర మాజీ చైర్మన్ రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ షమీవుల్లా, చంద్రమౌళి, వార్డు ఇన్చార్జిలు పద్మనాభ రెడ్డి, కుళ్లాయప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు నూరుల్లా, మస్తాన్ వల్లి, , రఫీ, ఆర్షద్, ఫక్రుద్దీన్, వైఎస్ఆర్సిపి యువజన నాయకులు పవన్, మోహన్, ప్రదీప్, లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులు పాల్గొన్నారు.




## చెట్లను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో చెట్లను విరివిగా నాటి పర్యావవంణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోరారు. ఆదివారం స్థానిక జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గురుప్రసాద్,ప్రిన్సిపల్ రమాదేవి, మునిసిపల్ కమిషనర్ ప్రమీలతో కలిసి ఎమ్మెల్యే మునిసిపల్ అధికారులు, విద్యార్థులు చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను నాటడం వల్ల కాలుష్య నివారణ జరిగి అందరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చునన్నారు. చెట్లు లేకుంటే వాతావరణం కాలుష్యమై ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. భావితరాల కోసం ప్రతి విద్యార్థి చదువుకునే స్కూల్, కాలేజీ, ఇంటి దగ్గర విధిగా మొక్కలు నాటి చెట్లను పెంచాలని కోరారు. అదేవిధంగా పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగారపు రామ్మూర్తి నాయుడు,నాగూర్ వలి, షంషీర్, తమ్మిశెట్టి రామకృష్ణ,గౌస్ ఆజాం,కరీముల్లా,జీవి నాయుడు,కంచర్ల మల్లికార్జున నాయుడు,సహదేవ నాయుడు,దుబ్బిగాళ్ల భాస్కర్,పూలకుంట్ల హరిబాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ కొట్టి యువకునికి తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : పీటీఎం బూసిపల్లెలో కరెంటు షాక్ కొట్టి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని పరిస్థితి విషమంగా మారింది. ఘటనపై పేటీఎం ఎస్సై రవీంద్రబాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బూసిపల్లికి చెందిన చాకల మల్లికార్జున కుమారుడు చాకల సురేష్ (25) ఆదివారం తన మిద్దె పై అంతస్తుకు వెళ్ళాడు. పైన వేలాడుతున్న11కేవీ విద్యుత్ వైర్లు సురేష్ తలకు తగిలి కరెంటు షాక్ కొట్టి, తీవ్రంగా గాయపడ్డాడు. అపస్మారకస్థితికి చేరుకున్న బాదితున్ని స్టానికుల సాయంతో కుటుంబీకులు బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చి వైద్యం చేయించారు. అక్కడి నుంచి డాక్టర్ల సలహా మేరకు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించిన కోలుకోలేదు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో అతన్ని వెంటనే బెంగుళూరుకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పిటిఎం పోలీసులు తెలిపారు.

## త్రాగునీటి సమస్యతో ప్రజలకు ఇబ్బందులు

లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండలం పరిధిలోని అన్ని గ్రామ గ్రామపంచాయతీ పరిధిలోని త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు వాపోతున్నారు మండలంలోని చౌటపల్లి గ్రామపంచాయతీ హరిజనవాడ మద్దిరేవుల గ్రామపంచాయతీలో హరిజనవాడ తాగునీటి సమస్య గత రోజుల నుండి పడుతున్నామని వాపోతున్నారు ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ ఎదుట నిరసన తెలియపరిచారు అనంతరం మాట్లాడుతూ గత పది రోజుల నుంచి త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ఇటు ప్రభుత్వ అధికారులు గానీ ప్రతినిధులు గాని ఇంచుకొని పాపన్న పోలేదని ప్రజలు వాపోతున్నారు ఆర్డబ్ల్యూఎస్ వివరణ కోరగా కొన్ని రోజుల క్రితమే బోర్లు తయారు చేశామని త్రాగునీటి సమస్య లేకుండా చేశామని వారు చెప్పారు.

## బీసీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని పునః ప్రారంభించాలని నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యార్థినులు తో పాటు వాళ్ళ తల్లిదండ్రులు కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.పట్టణంలోని స్థానిక బొల్లవరం నందు ప్రైవేట్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న వసతి గృహం ఉన్నట్లుండి కుప్పకూలిపోవడం ద్వారా అప్పటినుంచి ఇప్పటివరకు విద్యార్థినులు అనుబంధ కళాశాల బాలికల వసతిగృహం నందు ఉన్నటువంటి గదుల్లోనే అడ్జస్ట్మెంట్ అవుతూ చదువుకునేవారని అయితే ఇప్పుడు అక్కడున్నటువంటి బిల్డింగ్ కూడా శిధిలా వ్యవస్థకు చేయడంతో ఇప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో భయాందోళనతో ఇంటి దగ్గర నుంచి పాఠశాలకు వస్తూ విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఇదే సమస్యను బీసీ వెల్ఫేర్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఇదిగో చేస్తాం అదిగో చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప విద్యార్థులకు ఎలాంటి వసతి కల్పించలేదన్నారు. వసతి గృహానికి సంబంధించిన వార్డెన్ నూతన భావనము చూశామని అందులో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అయితే ఉన్నతాధికారుల నుంచి మాకు అనుమతులు రాగానే మళ్లీ పునః ప్రారంభిస్తామని చెబుతున్నారని, ఇదే విషయాన్ని డివిజనల్ అధికారి కృష్ణయ్య ని చరవాణి ద్వారా సంప్రదిస్తే మా తరఫున నుండి స్థానిక ఎమ్మెల్యే ని కలవగా ఆయన కూడా సానుకూలంగా స్పందించారని అయితే రోడ్డు భవనాల శాఖ మున్సిపల్ శాఖ నుండి అనుమతి వస్తే తప్పకుండా పునః ప్రారంభిస్తామని సమయాన్ని వృథా చేస్తున్నారే తప్ప విద్యార్థులకు ఎలాంటి సహకారం అందించలేదన్నారు. ఈ సమస్యను గమనించి తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి సుదూర ప్రాంతాల నుండి ఎలాంటి రవాణా సౌకర్యం లేనప్పటికీ విద్యను అభ్యసించాలనే ఆశాభావంతో ఉన్న విద్యార్థుల చదువులకు అండగా ఉండాలని ,పాఠశాల వసతి గృహంలో 40 మంది ,కళాశాల వసతి గృహంలో 40 మంది విద్యార్థులు మొత్తం 80 మంది విద్యార్థులు అనుకూలంగా ఉండడానికి అందుబాటులో ఉన్న అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండ్ నైట్ షెల్టర్ నందు అన్ని వసతులు ఏర్పాటు చేయించి ప్రారంభించాలన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేట దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం పాత బస్టాండ్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి మహానేత డాక్టర్ వైస్ విగ్రహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై సత్వరం స్పందించండి

## జిల్లా ఎస్.పి. సిద్దార్థ్ కౌశల్




కడప క్రైం మేజర్ న్యూస్: జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకు న్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సూచించారు.

## మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ చామకూరి సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రివర్యుల నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసి అన్నమయ్య జిల్లా రూపు రేఖలు మార్చాలన్నారు. ఇందుకోసం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలన్నారు.

## రోడ్డు ప్రమాదములు విద్యార్థులకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : బైకు అదుపు తప్పి పడి ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం రాత్రి మదనపల్లి పట్టణంలో జరిగింది. ఘటనపై రెండవ పట్టణ ఎస్సై వెంకటసుబ్బయ్య కథనం మేరకు.. మదనపల్లె పట్టణం నీరు గట్టు వారి పల్లెలో ఉన్న ఎస్టీ హాస్టల్ విద్యార్థులు ముగ్గురు కలిసి, బుల్లెట్ బైక్లో సొంత పనిమీద చంద్ర కాలనీ వద్దకు వెళ్లారు. కాలనీ వద్ద బైకు అదుపుతప్పి పడి ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో ప్రదీప్, అంజి, లోకేష్ ఉన్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం వెంటనే 108 సిబ్బంది రఫీ, మనోహర్ స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. కేసు దర్యాప్తులో ఉందని ఎస్ఐ తెలిపారు.

## పాఠశాల ఆర్జేడీ రాఘవరెడ్డి బదిలి

**కర్నూలు డిఇవో శామ్యూల్‌కు ఆర్జేడిగా అదనపు బాధ్యతలు**




కడప, మేజర్‌న్యూస్ : రాఘవరెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టిన విద్యాశాఖ క్రమశిక్షణా చర్యల కింద రాఘవరెడ్డిని విద్యాశాఖ బదిలీ చేశారు. ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. కడప పాఠశాల ఆర్జేడీగా కర్నూలు డీఈఓ శామ్యూల్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. రాఘవరెడ్డి అవినీతి పై పిర్యాదు చేసిన టిడిపి యం.యల్.సి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి.

## రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి



రామసముద్రం,మేజర్‌న్యూస్ : రామసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసిన మండల ఎంపీపీ కుసుమ కుమారి ,వైస్ ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షులు కేశవరెడ్డి ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేనివి ప్రజలకు చేసిన మంచి పనులు రైతులకు అభివృద్ధి పనులు కానీ ఎవరూ మరిచిపోలేనివి అని తెలియజేసారు.ఇలాంటి అభివృద్ధి పనులు ఎన్నో చేశారు కాబట్టి ప్రజలు వైస్సార్ గారిని మరిచిపోరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమ కుమారి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి ,భాస్కర్ గౌడ్, ఆనంద ,అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, సిహెచ్ ప్రకాష్, శివ ,నారాయణస్వామి, సర్పంచులు , ఎంపీటీసీలు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్ని కార్యక్రమాని విజయవంతం చేశారు

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# వైయస్సార్ జయంతి వేడుకలు



లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం నందు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తొండూరు మండల వైకాపా నాయకులు వైయస్ మదన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు, వైయస్‌మధుసూదన్ రెడ్డి, చిన్నప్ప కలసి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్దులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి, పండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో, మున్సిపల్ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, దూదేకుల రాష్ట్ర మాజీ చైర్మన్ రసూల్, కౌన్సిలర్ కోడి రమణ, కోఆప్షన్ షమీవుల్లా, చంద్ర మౌళి, పద్మనాభరెడ్డి, కుళ్లాయప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు నూరుల్లా, మస్తాన్ వల్లి, రఫీ, అర్షద్, ఫక్రుద్దీన్, వైఎస్ ఆర్సిపి యువజన నాయకులు పవన్, మోహన్, ప్రదీప్, లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులు పాల్గొన్నారు.

# ఓబులవారిపల్లెలో వైయస్సార్ 75వ జయంతి



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి క్రాస్ చిన్న ఓరంపాడు వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి కార్యకర్తలు వైఎస్ అభిమానులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గాడి వారి పల్లి కృష్ణారెడ్డి అక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీ దుర్గాప్రసాద్ తల్లం భరత్ కుమార్ రెడ్డి రమేష్ రెడ్డి పోలి పాపిరెడ్డి మల్లెం ఈశ్వరయ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సచివాలయ సెక్రెటరీ సిద్ధం పుల్లయ్యపై చర్యలు తీసుకోవాలి



ఖాజీపేట మేజర్ న్యూస్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలం నాగసాని పల్లెలో గ్రామ సచివాలయ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న సిద్ధం.పుల్లయ్య అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు అనంతరం కడప కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లా ఖాజీపేట మండలం నాగసాని పల్లెలో గ్రామ సచివాలయం సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న అప్పుడు స్పోర్ట్స్ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న పట్టు పోగుల గురునాథం అకౌంటుకు నాలుగు దఫాలుగా 66,000 పంపారన్నారు అలాగే సిద్ధం పుల్లయ్యను అప్పనపల్లెకు సచివాలయ కార్యదర్శిగా డిప్యుటేషన్ మీద వెళ్లారని ఏప్రిల్ 4వ తేదీ డిప్యూటేషన్ క్యాన్సిల్ అయిన తర్వాత దాదాపుగా 11 లక్షలకు పైగా ప్రభుత్వ నిధులు ఇతరులకు ట్రాన్స్ఫర్ చేశారని సిద్ధం.పుల్లయ్య అవినీతిలో ఖాజీపేట ఎంపీడీవో హస్తం తప్పక ఉంటుందని వీటి పైన తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# ఘనంగా వైస్సార్ 75వ జయంతి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న విగ్రహానికి, వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రచందనంపై సమాచారం ఇస్తే నగదు బహుమతి



సిద్ధవటం మేజర్ న్యూస్ ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఇస్తే నగదు బహుమతిని అందజేస్తామని సిద్దవటం రేంజర్ బి. కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్‌లో మూడు రోజులుగా 4 బృందాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయన్నారు. ఒక్కో బృందంలో 8 మంది ఉంటారని 40 మంది కూంబింగ్ లో పాల్గొంటున్నారన్నారు. రాత్రి, పగలు పెట్రోలింగ్ విధులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆనవాళ్లు కనిపించ లేదన్నారు. ఎర్రచం దనం అక్రమ రవాణాకు సంబందించిన వివరాలు ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, నగదు బహుమతిని అందజేస్తామని రేంజర్ తెలిపారు.

# 1400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం



పీలేరు మేజర్ న్యూస్ అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రాజ్ కమల్ ఆదేశాల మేరకు సోమవారం పీలేరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో రాయచోటి నుండి వచ్చిన స్పెషల్ టీం వారు అందరూ కలిసి పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోస్టేషన్ పరిధిలోని కంభంవారిపల్లి మండలంలోని దిగువ వగల్ల అటవీ ప్రాంతంలో, పించానది ప్రాంతంలో నాటు సారాయి తయారికి సంబంధించిన బట్టీలుమీద దాడులు చేయగా అక్కడే నాట సారాయి తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన రెండు ప్రదేశాల్లో బెల్లపు ఊటను కూడా సుమారు 1400 లీటర్లు ధ్వంసం చేయడమైనది ఈ దాడులలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సబ్ఇన్స్పెక్టర్ సిబ్బంది శేఖర్, సుధాకర, రమేష్, చందు,నాగేంద్ర, శివసుదర్శన్‌రావు, సునీల్, సుకుమార్ పాల్గొన్నారు.

# రాజసానికి మారు పేరు వైఎస్సార్



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: జన నేత ,అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత నేత సీఎంగా ఐదేళ్ల మూడు నెలలు పనిచేసి ప్రజలు ప్రజా నేతగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, వైసిపి నాయకులు బంగారు నాగయ్య యాదవ్,యానాదయ్య , పులి సునీల్ కుమార్ అన్నారు సోమవారం డా వైఎస్సార్ జయంతి సందర్భంగా నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసుండాలే గాని ప్రజలకు ఎంతో మేలు చేయొచ్చని చేతల్లో చూపించిన మహనీయుడు డాక్టర్ వైయస్ఆర్ అని కొనియాడారు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పొదుపు సంఘాల మహిళలకు పావలా వడ్డీ రుణాలు, అర్హులందరికీ ఇల్లు వంటి విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టి ప్రజా నేతగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారని చెప్పారు మహానేత ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కరీముల్లా,షఫీ, చిగురు పాటి త్యాగరాజు, వైఎస్సార్ సీపీ మహిళలు టిపి వెంకట సుబ్బమ్మ,పత్తి రాజేశ్వరిలు పాల్గొన్నారు

# కలియుగ ప్రత్యక్ష దైవం ఉప్పలపాడు ఆంజనేయస్వామి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ రూరల్ జూలై8: జమ్మలమడుగు తాలూకాలోని మైలవరం మండలంలో గొల్లపల్లి ఉప్పలపాడు నందు వెలసిన అభయ ఆంజనేయస్వామి కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తుల కోరికలను నెరవేరిస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ స్వామి పత్రిక ముఖంగా తెలియజేశారు. ఆలయ అర్చకులు పవన్ స్వామి మాట్లాడుతూ ప్రతి శనివారము భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి వందలాదిగా వచ్చి స్వామిని దర్శించుకుంటారని స్వామిని తమ యొక్క కోరికలను మొక్కుబడిగా కోరుకొని ప్రదక్షిణలు చేస్తారని భక్తుల కోరికను కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఉప్పలపాడు ఆంజనేయస్వామిని భక్తులు నమ్ముతారని పవన్ స్వామి తెలియజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ ఇక్కడ వెలిసిన అభయాంజనేయ స్వామి ఎంతో మహిమ గలవారిని భక్తులు వారి యొక్క కష్టాలను కోరికలను కోరిన వెంటనే సిద్ధింపచేస్తారని తెలిపారు.

# ధన్నవడలో వైఎస్ఆర్ యంతి వేడుకలు



మైలవరం మేజర్ న్యూస్ మైలవరం మండలం ధన్నవాడ గ్రామంలో సోమవారం దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వెంపలాకు రామాంజనేయులు యాదవ్, దేవిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు సహకరించాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ క్షయ వ్యాధి నివారణ కొరకు అర్హులైన అందరు తప్పక బీసీజీ టీకా వేసుకొని సహకరించాలని కామనూరు పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు బిఏ వరప్రసాద్ ప్రొద్దుటూరు క్షయ వ్యాధి నివారణ పర్యవేక్షకుడు ఉస్సేన్ బాషా (మున్నా) పేర్కొ న్నారు. సోమవారం కామనూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని సచివాలయంలలో జరుగుతున్న అడల్ట్ బీసీజీ టీకా కార్యక్రమాన్ని చెన్నమరాజు హౌసింగ్ బోర్డు గోపవరం భగత్ సింగ్ కాలనీ చౌటపల్లి టీకా కార్యక్రమంలో పాల్గొనిపై విధంగా పేర్కొన్నారు. ప్రజలకు బీసీజీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను గురించి తెలపటం జరిగింది. కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణమ్మ హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ సీహెచ్ఓ ప్రణీత ఏఎన్ఎమ్స్ యశోద నాన్సి రాణి మాణిక్యమ్మ ఆశా కార్యకర్తలు బిందు నాగలక్షుమ్మ స్వర్ణలత శ్రీవాణి సువార్తమ్మ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెలలో స్థిరస్థాయి వైయస్సార్‌దే



తొండూరు మేజర్ న్యూస్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు తొండూరు మండలంలోని ఇనగలూరు గ్రామంలో బస్టాప్ ఆవరణంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదవాడి గుండెచప్పుడు బాగా తెలిసిన వ్యక్తి తెలుగువారికి బ్రాండ్ అంబాసిడర్ ఆయన తెలుగు జాతి ఉన్నంతకాలం చరిత్రలో రాజశేఖర రెడ్డి నిలిచిపోతారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి రెడ్డి మండల పరిశీలకుడు రామముని రెడ్డి తాలుకా ప్రధాన కార్యదర్శి దశరథ రామిరెడ్డి ఇనగలూరు సర్పంచ్ గంగయ్య అగడూరు ఎంపీటీసీ శివశంకర్ రెడ్డి మాజీ కో ఆప్షన్ మెంబర్ వెంకట్రామిరెడ్డి రజనీకాంత్ రెడ్డి యాడికి బాలఎరికల రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మధుసూదన్‌రెడ్డి వడ్డారపు గంగిరెడ్డి బసిరెడ్డి క్రిష్టా రెడ్డి తుమ్మల రామాంజనీయ రెడ్డి పాల్గొన్నారు

# దాతృత్వాన్ని చాటుకున్న హనీ ఫ్రెండ్స్ గ్రూప్

## రూ.15 వేలు విలువ చేసే ట్రంక్ పెట్టెలు వితరణ

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను హనీ ఫ్రెండ్స్ గ్రూప్ సందర్శించారు.ముందుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ హనీ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులైన బి.సుభద్రమ్మ, గ్రామజ్యోతి సొసైటీ ఫౌండర్,ఏ.కృపావరమ రిటైర్డ్ సిహెచ్ఓ,టి.ఈశ్వరమ్మ రిటైర్డ్ సిహెచ్ఓ,వి.పార్వతమ్మ రిటైర్డ్ సీహెచ్ఓ,పి.మంగమ్మ సూపరిండెంట్ ఐసిడిఎస్,బి.ఆర్.వనమాల పబ్లిక్ హెల్త్ నర్స్,ఎన్ పద్మ స్కూల్ అసిస్టెంట్, పి.మణి మరియు ఉష నర్సు సాదరంగా పుష్పగుచ్ఛముతో ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఆశ్రమానికి ఎన్నో రకాలుగా సహాయ,సహకారాలు అందిస్తున్నటువంటి గ్రామ జ్యోతి సొసైటీ ఫౌండర్ బి.సుభద్రమ్మ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో చేస్తున్నటువంటి సేవలు గురించి కొనియాడారు.కృపావరమ్మ పిల్లలకి వ్యక్తిగత శుభ్రత,ఏకాగ్రత పట్ల అవగాహన కల్పించారు.టి.ఈశ్వరమ్మ పిల్లలతో ధ్యానము మరియు ప్రాణాయామం చేపించి వారి ఆరోగ్యాన్ని మరియు ఏకాగ్రతను ఎలా మెరుగుపరుచుకోవాలో తెలియజేశారు.15 వేల రూపాయలు విలువ చేసే పది ట్రంకు బాక్సులు మరియు విద్యాసామాగ్రిని పిల్లలకి అందజేశారు.డాక్టర్ జివిఎస్.బాబు అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసి విశ్రాంతంగా ఉన్న సమయంలో వారి అమూల్యమైన సమయాన్ని తెలివితేటలను మరియు వారి సొంత నిధులతో టైం,ట్రెషర్,టాలెంట్ ను మన పిల్లల కోసం వెచ్చించడం ఎంతో హర్షణీయమన్నారు.చైతన్య సేవా సంస్థ




నిర్వాహక అధ్యక్షులు సి.ఎం.పి ఆనందన్,ప్రధానోపాధ్యాయురాలు గిరిజమాల్, జనరల్ సెక్రెటరీ కవిత రాణి ప్రశంసా పత్రాలతో వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధనేతర మరియు బోధన సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మొలకలచెరువులో సోమవారం రాత్రి వైసీపీ నాయకుని పై గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర కళకళ మరిపైన ఘటనకు సంబంధించి బాధ్యతలు పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. ములకలచెరువు పెట్రోల్ బంకు వద్ద కాపురం ఉంటున్న నాగేంద్ర (30) బస్టాండ్ కోడలు వద్దకు వెళ్లేందుకు పెట్రోలు బంకు వద్దకు వచ్చాడు. అదే సమయంలో కాపు కాసి ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా నాగేంద్ర పై మూకుమ్మడిగా ఇనుప రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు బాధితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

# బ్యాంకు ఉద్యోగి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి

తొండూరు, మేజర్ న్యూస్ : తొండూరు మండలం మల్లెల గ్రామంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో క్యాస్ కౌంటర్లో విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఎ లక్ష్మి నారాయణ గత పది రోజులుగా అనారోగ్యంతో బ్యాంకు సెలవు పెట్టి విధులకి హాజరుకాలేదు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఓ ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు అయిన ఫలితం లేకుండా పోయింది ఆదివారం లక్ష్మి నారాయణ మృతి చెందినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. మృతిని స్వగ్రామం పులివెందుల టౌన్ సోమవారం పులివెందులోనే స్థాపన చేయనున్నట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు.



# చైతన్య సర్వీస్ సొసైటీకి తనవంతు సహకారం అందిస్తా

## ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : పట్టణంలోని చైతన్య సర్వీస్ సొసైటీకి అండగా ఉంటానని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.సోమవారం స్థానిక దేవత నగర్ నందు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థచే నడపబడుతున్న చైతన్య అనాథ ఆశ్రమం,ఆనంద వృద్ధాశ్రమం మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురైన పిల్లలు కాదు అందరికీ అండగా మన మందరం ఉంటాం,నేను ప్రత్యేకంగా తోడుగా నీడగా ఉంటానన్నారు.అంతే కాకుండా బి.కే పల్లి దగ్గర ఇచ్చిన స్థలంలో మీరు నిర్మాణాలు చేసుకోండి అన్నింటికీ తోడుగా,అండగా నేనుంటానని ప్రతి నెలా పెద్ద మొత్తంలో అద్దె విద్యుత్తు,నీటి చార్జీలు భరించడం చాలా కష్టం కావున వెంటనే మీరు బికేపల్లిలో మీకు కేటాయించిన స్థలంలో ఆశ్రమ పనులు ప్రారంభించుకోమని కావలసిన అన్ని రకాల అనుమతులు నేను ఏర్పాటు చేస్తానన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,ఎమ్మెల్యేని శాలువతో సత్కరించి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు జనరల్ సెక్రటరీ కవిత రాణి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్ షీల్డ్,మరియు జ్ఞాపికలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు అజయ్, జనార్ధన్,రెడ్డి శంకర్,గౌసియా బేగం,వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రీ కొడుకుల పై దాడి



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : తండ్రి కొడుకుల పై పిన తండ్రి రౌడీలతో దాడి చేయించిన సంఘటన సోమవారం సాయంత్రం గుర్రంకొండ మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని తరిగొండ పంచాయతీ రామాపురానికి చెందిన రమణ(65) ఆరోగ్యం బాగాలేక తన వాటా ఆస్తిని ఇతరులకు అమ్ముకుని ఆపరేషన్ చేయించుకున్నాడు. తన్తనకు వాటా ఇవ్వలేదని రమణ తమ్ముడు ఎల్లప్ప సోమవారం రౌడీలను తీసుకువచ్చి అన్న రమణతో పాటు, అతని కుమారుడు శ్రీనివాసులు పైన ఇనుపరాడ్ల తో దాడి చేయించి తీవ్రంగా గాయపరిచారు. బాధితులను కుటుంబ సభ్యులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించే వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పులివెందులలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, పొదుపు సంఘాల మహిళలకు పావలా వడ్డీ రుణాలు, అర్హులందరికీ ఇల్లు వంటి విప్లవాత్మక పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, పేదలకు పక్కా ఇల్లు వంటి పథకాలతో సమగ్ర అభివృద్ధి వైపు ఎలా పరిగెత్తించవచ్చో దేశానికి చాటి చెప్పారన్నారు. మహానేత మరణించి 15 ఏళ్ళు అవుతున్న ఇప్పటికీ ప్రజలు నమ్మలేకపోతున్నారన్నారు. వైయస్సార్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తుందన్నారు. నమస్తే అక్కయ్య, నమస్తే చెల్లమ్మ, నమస్తే తమ్ముడు అని ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతి ధ్వనిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు హాల్ గంగాధర్ రెడ్డి రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్ మళ్లీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైకాపా నాయకులు రవి, మస్తాన్, రాజేష్, మరియు ఇతర వైకాపా నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివోహం అన్నప్రసాదం

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు మరింత కాలం కొనసాగాలని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా మురుకూటి సూర్యనారాయణ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి 50వ వివాహ మహోత్సవం, 75వ జన్మదినం సందర్భంగా ఆయన సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి..

## మునిసిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పేదలు, విద్యార్థులు, రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు అన్నారు. సోమవారం మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పాలన సాగించారన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి పథకాలతో రైతు, విద్యార్థులకు, పేద ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేశారన్నారు. ఆ మహనీయుడు ప్రస్తుతం మనమధ్య లేకున్నా ప్రజల గుండెల్లో ఎన్నటికీ జీవించే వుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, , కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.